# పెద్దలకు మాత్రమే



## శ్రీరంగం ఎస్సెస్

# చీరకట్టు

### హెచ్చరిక

**ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి.**

**ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.**

# సెంటర్ సెన్సేషన్

కృష్ణకి పెళ్ళయి సరిగ్గా రెండు నెలలు అయింది. ఆఫీసునించి ఇంటికి ఆవురావురుమంటూ వస్తాడు.

ఇంట్లో కాలు పెడుతూనే భార్య ఎక్కడ ఉందో వెతుకుతాడు

ఆమె ఏ పనిలో ఉన్నా ఎక్కడ ఉన్నా డార్లింగ్ అంటూ కౌగలించుకుంటాడు. ఆమెకీ అతని ఈ ప్రవర్తన ఇష్టమే.

వెయిట్‌లిఫ్టింగ్ చేసి కండలు తిరిగిన శరీరమేమో అతని బిగికౌగిలిలో ఉక్కిరిబిక్కిరవడం అంటే పరవశం.

అందుకే అతను వొచ్చే సమయానికి వీధి వాకిలి కాస్త దగ్గరగావేసి — వీధి వైపు వీపుని ఉంచి ఎప్పుడు ఆ అనుభూతి దొరుకుతుందా అని ఎదురుచూస్తూంటుంది.

ఆమె అందంగా ఉంటుందేమో డ్రెస్ చేసుకుంటే మరీ అందంగా కనిపిస్తుంది.

ఆమె అందం — ఎరుపురంగు పువ్వుల చీరలో మరీ ఎక్కువగా వుంటుంది.

అందుకే కృష్ణకు ఆ ఎరుపురంగు పూల చీరంటే ఇష్టం. అది కట్టుకుంటే కృష్ణ చేసే విజృంభణ ఆమెకు ఇష్టం.

సాధారణంగా ఆమె కృష్ణని రెచ్చగొట్టాలంటే ఆ ఎరుపు చీరనే కట్టుకుంటుంది.

"ఆ చీరలోనే కనిపించాలి" అంటూ అప్పుడప్పుడూ ఆఫీసుకు వెళ్ళేముందు చెప్పి వెళ్ళిపోతూంటాడు.

అతను మరచినప్పుడు ఆమే సర్‌ప్రయిజ్ చేస్తూంటుంది దాన్నే కట్టుకుని.

ఆ రోజూ రోజూలాగానే తెల్లవారింది.

కృష్ణ మరీ మరీ చెప్పి వెళ్ళిపోయేడు. ఎర్రపూల చీరలో తన గురించి ఎదురుచూడమని.

కృష్ణ వెళ్ళిన అరగంటకు — వీధి గుమ్మంమీద శబ్దం అయితే రాధ వెళ్ళి తెరచింది తలుపుని.

ఆమె మనస్సు ఉరకలు వేసింది గుమ్మంలోని తల్లిని చూడగానే. "అమ్మా బాగున్నావా?" —అంది.

తలూపుతూ కూతుర్నే కన్నార్పకుండా చూసింది తల్లి.

రాధ — పందొమ్మిదేళ్ళ రాధ ముఖంలో పెళ్ళయిన రెండు నెలలలోనే ఎన్నో వన్నెలు. ఆ కళ చూడగానే గ్రహించింది కూతురు సంతోషంగా ఉందని.

"నాన్న ఏరమ్మా" అంది.

"పొలం పనులే. అందుకే రాలేదు. నన్ను చూసి రమ్మన్నారు'

ఆమెకు రాధంటే ప్రాణం. చూడకుండా పదిహేను రోజులు వుండలేదు. పెళ్ళయిన రెండు వారాల నించే 'కొత్త సంసారం వొకసారి చూసి వద్దాం' అనేది.

అతను ఇవాళ రేపూ అంటూ రెండు నెలలు వాయిదా వేసేడు.

ఉండలేక తనొక్కర్తే బయలుదేరి వచ్చింది.

ముచ్చటయిన మూడు గదుల పోర్షను —

అందంగా తీర్చిదిద్దిన వస్తువులూ — చూసి తన కూతురు ప్రయోజకురాలైనందుకు సంతోషపడింది.

తల్లిని లోపలికి పిలిచి టిఫెను ఇచ్చింది రాధ.

టిఫిన్ తిని స్నానంచేసి అల్లుడి

## ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు

గురించి క్షేమసమాచారాలు అడిగింది.

రాధ కృష్ణ గురించి గొప్పగా చెప్పి — "అమ్మా! ఒక చిన్న చేతి సంచీతో వచ్చేసేవు నీ బట్టలు ఏవి?" అంది.

"ఒక్క రోజులో వచ్చెయ్ అంటూ మీ నాన్న చిన్న సంచీలో ఒక్క చీరకంటె ఎక్కువ తీసుకెళ్ళనీయలేదే" అంది తల్లి.

"ఇన్నాళ్ళ తర్వాత వచ్చేవు. కొన్ని రోజులు ఉండిపోకూడదా" అంది రాధ.

"నాకు అక్కడ బోలెడు పని ఉంది. అందుకే నువ్వే నాతో వచ్చెయ్" అంది తల్లి.

"ఇక్కడ ఈయన..." అంటూ సిగ్గుపడింది రాధ.

"నాక్కూడా అదే బాధమ్మా నీకు తెలుసుగా. నీ తమ్ముళ్ళు చెల్లెళ్ళూ నేను లేకపోతే ఇల్లు తీసి పందిరేస్తారు"

ఆ సంగతి నిజమే. ఆమేగాని లేకపోతే వాళ్ళని కంట్రోలు చేసే వాళ్ళు ఎవరూ ఉండరు — ఆ సంగతి తెలుసు రాధకి.

మధ్యాహ్నం భోజనం చేసేరు ఇద్దరూ.

చేయి కడుక్కోగానే రాధ — భర్త టిఫిన్ గురించి సామాన్లు సిద్ధం చేయసాగింది.

"ఇప్పటినించే టిఫిన్ చేస్తే — అప్పటికి చల్లారిపోదూ" అంది తల్లి.

"ఇప్పుడు చేయను. అన్నీ రెడీగా పెట్టుకుంటున్నాను"

ఉప్మాకి అన్నీ రెడీగా వుంచగానే రాధకి కడుపులో తిప్పినట్లయింది.

బాత్‌రూంలోకి పరిగెత్తబోయింది. కాని అప్పటిదాకా ఆపుకోలేకపోయిందేమో భళ్ళున వాంతి చేసుకుంది వంటింట్లోనే.

క్రింద కూర్చున్న తల్లి మీద వాంతి.

"ఏమయింది రాధా" అంది గాభరాగా తల్లి.

"వికారంగా ఉందమ్మా. బయటికి వెళ్ళడానికి టైము లేకపోయిందే" అంటూ నీరసంగా కళ్ళు మూసుకుంది రాధ అక్కడే చతికిలబడుతూ.

రాధ తల్లి రాధను మెల్లిగా లేపి బాత్‌రూంలోకి తీసుకువెళ్ళింది.

ముఖం ఒళ్ళూ కడిగింది.

తీసుకువచ్చి బెడ్‌మీద పడుకోబెట్టింది.

వంటిల్లు శుభ్రంచేసి — తన చీర ఉతుక్కుంది.

ఇప్పుడు ఆమె డైలమాలో పడింది.

కట్టుడు చీర తడిపివేసింది ప్రొద్దున్నే.

తెచ్చుకున్న చీర ఉతికేసింది ఇప్పుడు.

ఇప్పుడు ఎలా?

వీధి తలుపేసి — ఒకగావంచా ఒంటికి చుట్టుకుని కూతురి పక్కన కూర్చుంది.

"అమ్మా—" అని పిలిచింది రాధని తల్లి.

రాధ కళ్ళు విప్పి తల్లిని చూసింది. ఆమెకు ఇంకా కడుపులో తిప్పుతూంది.

మళ్ళీ వాంతి వచ్చేటట్టుంది.

బెడ్ మీద నుంచి లేవబోయింది రాధ.

"పడుకో అమ్మా" అంది తల్లి.

"లేదమ్మా వాంతి. వచ్చేటట్టుంది బాత్‌రూంకి వెళతాను"

మెల్లగా నడిపించుకెళ్ళింది రాధను.

రాధ రెండో వాంతి చేసుకున్న తర్వాత మరీ నిస్త్రాణంగా పడుకుంది కళ్ళు మూసుకుని.

"ఏమయినా తాగుతావా" అంది తల్లి.

"ఒద్దంది" రాధ.

బలవంతం మీద గ్లూకోజ్



**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు.**



త్రాగించింది.

తర్వాత రాధ నించి తెలుసుకుంది ఈ వాంతులకి కారణం ఆమె నెల తప్పడం నించని.

రెండు గంటలు కళ్ళు మూసుకుని రాధ అయిదు అవగానే బెడ్ మీదనించి లేవబోయింది.

"మళ్ళా ఎందుకమ్మా లేస్తున్నావు" అంది తల్లి.

"అతను వస్తారమ్మా ఇంకో పది నిముషాల్లో అతనికి టిఫిన్ చేయాలి" అంది రాధ.

"నేను చేస్తానులే" అని "అమ్మా రెండు చీరలూ ఆరలేదు. నీది వొక చీర ఇవ్వవూ" అంది.

బీరువా తాళాలు తల్లికి ఇచ్చి "తీసుకోమ్మా" అంది.

చాలా నీరసంగా ఉందేమో. కళ్ళు తెరవలేకపోయింది రాధ.

తల్లి బీరువా తీసి బయటికే ఉన్న ఎర్రచీర కట్టుకుంది. అల్లుడు వచ్చే టైము అయిందని వీధి తలుపు తీసి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

వంటింట్లో తలవొంచుకుని తన పని తను చేసుకుంటూంది.

ఆమె వీపు గుమ్మంవైపు ఉందేమో — ఆమె పనిలో నిమగ్నమై ఉందేమో—

ఆమెకి పరిసరాల్లో ఏం జరుగుతుందో తెలియనే తెలియదు.

ఆమెకి తెలిసేప్పటికి ఆమె వెనుకనించి రెండు బలిష్టమైన చేతులు — "స్వీటీ" అంటూ ఆమెను పెనవేసుకున్నాయి.

ఆమెని బంధించిన చేతుల ఊపిరీ పెదాలూ ఆమె మెడకు తాకబోయేయి.

"ఎవరు?" అంటూ వెనక్కి తిరగబోయింది.

అదే చీర అదే ఆకారం — కాని ఆ గొంతుక — తన భార్యగాని గొంతుకమార్చి మాట్లాడబోతుందా? — అని అనుకుంటూ చాలా తేలికగా, అదీ వొక సరసంలా తీసుకోబోతూన్న కృష్ణకి వెనుక నించి "అమ్మా" అన్న మాటలు వినిపించేయి.

ముందర రూపం — వెనుక మాటలు. అర్థంకాలేదు కృష్ణకు.

తన పట్టు కాస్త సడలించేడు.

"నీ భార్య ప్రక్క గదిలో ఉంది" అని ముందర వైపు నించి వినబడింది.

"మరి మీరు" అన్నాడు.

ఆమె అతని వైపు తిరిగింది.

"మీరా" — అన్నాడు తలవొంచుకుని.

రాధ తల్లి స్పోర్టివ్ గా తీసుకుంటూ అసలు ఏమీ జరగనట్టు "వొకసారి రాధను చూడు. ఆమెకు మధ్యాహ్నం నించి వాంతులు"

కృష్ణ తలవొంచుకుని రాధ గదిలోకి వెళ్ళేడు.

మగతగా ఉంది రాధ.

ఆమెని ఆ స్థితిలో చూడగానే అతనికి కాళ్ళూ చేతులూ ఆడలేదు

"డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళు నాయనా" అంది అప్పుడే గదిలోకి వచ్చిన అత్తగారు.

అత్తగారు ఆ మాట అన్నదే తడవు ఆమెని అతడు డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్ళిపోయేడు.

అల్లుడి ప్రవర్తన నించి కూతురి కాపురం గురించి పూర్తి అవగాహన కలిగింది ఆమెకు.

కట్టుకున్న ఎర్రచీర తీసేస్తూ "ఈ కట్టుడు చీరలు ఎవరికైనా డేంజరే. తను కాదు ప్రతీవాళ్ళూ మరొకరి చీరల్ని ఎప్పుడూ కట్టుకోకూడదు" అనుకుంటూ తడిదైనా తన చీరనే చుట్టుకోసాగింది రాధ తల్లి.

వచ్చేవారం మరో

సెంటర్ సెన్సేషన్

*